RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | శుక్రవారం | 15 -03 - 2024
సంపుటి: 1 | సంచిక : 295 | పేజీలు : 4 | వెల : 5/-

## ఇవాళ్టి నుంచి టీజీ.. రిజిస్ట్రేషన్



3లో

## అభ్యర్థుల కోసం కాంగ్రెస్ వడపోత



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : ఓవైపు ఎంపీ అభ్యర్థుల ప్రకటన.. మరో వైపు క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ. ఇదే ఇప్పుడు కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది. ఎంపిక ప్రక్రియలో అన్ని దశలు దాటిన తర్వాత.. మళ్లీ కొత్తగా అభిప్రాయ సేకరణ చేపట్టడం నేతలకు అంతుచిక్కడం లేదు. ఒక విధంగా అయిపోయిన పెళ్లికి బాజాలు మోగించినట్లు ఉందనే టాక్ వినిపిస్తోంది. అందుకే కాంగ్రెస్ మీటింగ్‌ను నేతలు సీరియస్‌గా తీసుకోవడం లేదని.. మంత్రులు కనీసం కన్నెత్తి చూడలేదనే టాక్ వినిపిస్తోంది. కాంగ్రెస్‌లో ఎంపీ అభ్యర్థుల ఎంపిక పక్రియ టీవీ సీరియల్‌ను తలపిస్తోంది. లిస్ట్ తయారీలో హస్తం పార్టీ పెద్దలు ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు ఇస్తున్నారు. లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక పక్రియను తెలంగాణ కాంగ్రెస్ రెండు నెలల క్రితమే మొదలు పెట్టింది. ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తే మొత్తం 309 వచ్చాయి.రెండు మూడు సమావేశాలు నిర్వహించి దరఖాస్తులను స్క్రూటినీ చేసింది స్క్రీనింగ్ కమిటీ. డీసీసీలు, నియోజకవర్గ నేతలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతల అభిప్రాయ సేకరణ చేసిన తర్వాతే అభ్యర్థుల షార్ట్ లీస్ట్‌ను ఏఐసీసీకి

మిగతా 2లో...

## చేతిలో చిల్లిగవ్వ లేదు

### బీజేపీపై మల్లిఖార్జున ఖర్గే ఆరోపణలు



బెంగళూరు - ప్రభాతసూర్యుడు : లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్‌కి పెద్ద చిక్కు వచ్చి పడింది. ప్రచారం కోసం ఖర్చు పెట్టేందుకు ఒక్క రూపాయి కూడా లేదని ఆ పార్టీ వాపోతోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్వయంగా ఈ విషయం వెల్లడించారు.

మిగతా 2లో...

## ఫ్యామిలీ ప్యాక్!

- లోక్‌సభ ఎన్నికలకు దూరంగా కేసీఆర్ కుటుంబం
- 2014లో నిజామాబాద్ ఎంపీగా కవిత ఎన్నిక
- ఈసారి బాపు చేతిలోనే నిర్ణయం.. ఇప్పటికి సందిగ్ధతే
- మల్కాజిగిరిలో కేటీఆర్ పోటీపై చల్లారిన ఊహాగానాలు



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి త్వరలో ప్రకటన విడుదలయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే బీజేపీ రెండో విడత అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. కాంగ్రెస్ కూడా అదే పని చేసింది. భారత రాష్ట్ర సమితి ఐదు నుంచి ఆరు స్థానాలకు అభ్యర్థుల వివరాలు వెల్లడించింది.. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి, కాంగ్రెస్‌కు అభ్యర్థుల కరువు లేదు. పైగా సీట్లలో పోటీ చేసేందుకు చాలా మంది రెడీగా ఉన్నారు. 2019లో భారత రాష్ట్ర సమితికి కూడా ఇదే పరిస్థితి ఉండేది. కానీ 2023 ఎన్నికల్లో ఓడిపోవడంతో ఒక్కసారిగా తారుమారయింది. దీంతో ఆ పార్టీకి సంబంధించి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు లేరనే ప్రచారం జరుగుతోంది. అభ్యర్థులు లేకపోయినప్పటికీ కెసి ఆర్ వరుసగా సమీక్షలు చేస్తు న్నారు. వివిధ జిల్లాలకు చెందిన నాయకులతో తెలంగాణ భవన్ లో భేటీ అవుతు న్నారు. పలు విషయాలపై మాట్లాడుతున్నారు. అయితే

మిగతా 2లో...

## ఫెయిల్యూర్ బాధ్యతలు ఎవరివి



ఎన్నికల ఫలితాల ముందు వరకూ ఆ పార్టీకి తెలంగాణలో తిరుగులేదు. అందులో కేసీఆర్ నాయకత్వంపై అపార నమ్మకం. యువనాయకుడు కేటీఆర్ వారసుడిగా సుదీర్ఘకాలం రాష్ట్రాన్ని ఏలతారన్న విశ్వాసం. అందుకే బీఆర్ఎస్ కు రాష్ట్రంలో తిరుగులేదని అందరూ అభిప్రాయపడ్డారు. కానీ ఒకే ఒక ఎన్నిక సీన్ మార్చేసింది. ఇప్పుడు తాము ఎంతో నమ్మకమైన నేతలుగా భావించిన వాళ్లే ఇప్పుడు జారుకుంటున్నారు. ఇతర పార్టీల్లోకి వెళుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నేరుగా సమావేశాలు అయ్యే వారు

మిగతా 2లో...

## అంతా వాళ్లే..

### విచారణలో వెళ్లగక్కిన ప్రణీత్‌రావు



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టైన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు విచారణలో కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం. అప్పటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను అలా చేశానని.. ఆ డేటాను కూడా ధ్వంసం చేశానని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆయన్ను మరోసారి కస్టడీలోకి తీసుకుని విచారించాలని ప్రత్యేక టీం భావిస్తోంది. 'అప్పటి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతిపక్ష నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియా, రియల్ ఎస్టేట్ పెద్దలకు సంబంధించిన ఫోన్లను ట్యాప్ చేశా. ఈ సమాచారాన్ని అప్పటి ఎస్పీ స్థాయి అధికారుల నుంచి ఎస్ఐబీ చీఫ్ వరకూ అందరికీ అందజేశాను. కొందరు నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశాను. చాలామంది అధికారులు, ప్రజా ప్రతినిధుల వాట్సాప్ ఛాటింగ్స్ పై నిఘా పెట్టాను. ఫోన్ ట్యాపింగ్ సమాచారాన్ని అధికారులకు ఇచ్చా. అప్పటి ఎస్ఐబీ మాజీ చీఫ్ ఆదేశాలతో మొత్తం డేటాను ధ్వంసం చేశాను. సెల్‌ఫోన్స్, హార్డ్ డిస్కులతో పాటు వేలాదిగా పత్రాలు ధ్వంసం చేశా.' అని ప్రణీత్ రావు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.ప్రస్తుతం చంచల్ గూడ జైలులో 14 రోజుల రిమాండ్‌లో

మిగతా 2లో...

## కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం



సుఖ్‌బీర్ సంధు, జ్ఞానేష్ కుమార్

3లో

## జమిలీ రిపోర్ట్



న్యూఢిల్లీ - ప్రభాతసూర్యుడు : ఒకే దేశం ఒకే ఎన్నికపై రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఓ రిపోర్ట్ తయారు చేసింది. ఈ నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి సమర్పించారు. రామ్‌నాథ్ కోవింద్‌తో సహా కమిటీ సభ్యులు ఆమెని కలిసి ఈ నివేదికని అందజేశారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలక అంశాల్ని ఇందులో పొందుపరిచారు. జమిలి ఎన్నికలు నిర్వహణపై కమిటీ సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలకు సంబంధించి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ కమిటీ ప్రతిపాదించింది. మొత్తం 18,626 పేజీల ఈ రిపోర్ట్‌ని ఎంతో మంది నిపుణుల అభిప్రాయాలు సేకరించి తయారు చేశారు. దాదాపు 191 రోజుల పాటు కసరత్తు

మిగతా 3లో...



## కేర్‌టేకర్‌కు ఏనుగు పరామర్శ

2లో

- ఆస్పత్రిలో కన్నీటి పర్యంతం
- ఆశ్చర్యానికి గురిచేసిన ఐరావతం



## టెన్త్‌కు ఆ టెన్షన్ లేదు!

- 5 నిమిషాల నిబంధన సడలింపు
- ఆ తర్వాత అనుమతి నిరాకరణ
- ఎస్ఎస్‌సీ పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

3లో

తెలంగాణలో మార్చి 18 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

## కాంగ్రెస్‌లోకి జితేందర్ రెడ్డి?



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : మాజీ ఎంపీ , సీనియర్ బీజేపీ నేత జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. హైదరాబాద్ లోని జితేందర్ రెడ్డి ఇంటికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం వెంట మంత్రి పొంగులేటి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఉన్నారు. పార్టీలో చేరేందుకు జితేందర్ రెడ్డి అంగీకరించారు. బీజేపీలో మహబూబ్ నగర్ టిక్కెట్‌ను జితేందర్ రెడ్డి ఆశించారు. అయితే ఆ స్థానాన్ని డీకే అరుణకు ఇచ్చారు. అసంతృప్తికి గురైన జితేందర్ రెడ్డితో కాంగ్రెస్ చర్చలు జరిపింది. ప్రస్తుతం మల్కాజిగిరి కోసం బలమైన అభ్యర్థి కోసం కాంగ్రెస్ వెదుకుతోంది. జితేందర్ రెడ్డికి అక్కడ అవకాశం కల్పిస్తామని ఆఫర్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. 2019 ఎన్నికల సందర్భంగా జితేందర్ రెడ్డికి కేసీఆర్ టిక్కెట్ నిరాకరించారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న ఆయనకు టిక్కెట్ ఇవ్వకపోవడంతో బీజేపీలో చేరారు. అప్పటికి డీకే అరుణక బీజేపీ టిక్కెట్ ఖరారు చేసింది. దీంతో ఆయన ఎన్నికల్లో పోటీ చేయకుండా డీకే అరుణ కోసం ప్రచారం చేశారు. స్వల్ప తేడాతో డీకే అరుణ పరాజయం పాలయ్యారు. అయితే ఆ తర్వాత ఎంపీ టిక్కెట్ కోసం ఇద్దరు నేతలు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఒకరిని అసెంబ్లీకి


మిగతా 3లో...



## మల్లారెడ్డి కాంగ్రెస్.. వయా శివకుమార్..

బెంగళూరు - ప్రభాతసూర్యుడు : బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో వారు సమావేశం అయ్యారు. అయితే ఆయనను పార్టీలో చేర్చు

మిగతా 3లో...



3లో

## 18 ఓటీటీ చానెల్స్... బంద్

కేంద్ర ప్రభుత్వం 18 ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ పై నిషేధం విధించింది. అశ్లీల కంటెంట్‌ని ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేసింది. ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌కి చెందిన 19 వెబ్‌సైట్‌లు, 10 యాప్స్, 57 సోషల్ మీడియా హ్యాండిల్స్‌ని బ్లాక్ చేస్తున్నట్టు వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఈ నిషేధం వర్తిస్తుందని తేల్చి చెప్పింది.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## ఆర్టీసీ లాజిస్టిక్ లోగోని ఆవిష్కరించిన సజ్జనార్




హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో దిల్ షుఖ్ నగర్ లో మోడల్ లాజిస్టిక్స్ కౌంటర్ తో పాటు లాజిస్టిక్స్ విభాగ కొత్త లోగో, బ్రోచర్ ను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆవిష్కరించారు. ప్రతిరోజు 15వేల పార్సెల్లు టిఎస్ఆర్టిసి ద్వారా వెళుతున్నాయి అని రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది అని తెలిపారు. ఇప్పటివరకు 400 లాజిస్టిక్ కౌంటర్లు ఉన్నాయి గత ఏడాది 60 లక్షల పార్సెల్ డెలివరీ చేశాం అని అన్నారు. 2022-23 సంవత్సరంలో లాజిస్టిక్స్ పార్సల్స్ డెలివరీ ద్వారా 70 కోట్ల రూపాయల రెవిన్యూ చేయగలిగామని సజ్జనార్ తెలిపారు. 2023-24 సంవత్సరంలో 120 కోట్ల రూపాయల ఆదాయాన్ని టార్గెట్ చేసుకున్నామని తెలిపారు.

# మంథనిలో రైతుల రాస్తారోకో

- ఎండిపోతున్న పంటలకు నీటిని విడుదల చేసి కాపాడాలని డిమాండ్
- మూడు గంటల పాటు స్తంభించిన జనజీవనం
- మూడు కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు



మంథని - ప్రభాతసూర్యుడు : ఎస్సారెస్పీ కాల్వ ద్వారా సాగునీటిని ప్రభుత్వం విడుదల చేసి తమ పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ రైతులు మంథని- పెద్దపల్లి ప్రధాన రహదారిపై గురువారం రాస్తారోకో ధర్నా నిర్వహించారు. మండలంలోని సూరయ్యపల్లి, కాకర్లపల్లి, గంగాపురి,పలు గ్రామాలకు చెందిన రైతులు మంథనిలోని పాత పెట్రోల్ పంపు చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం ముందు ఆందోళనకు దిగారు. అధికారులు, ప్రభుత్వం రైతులను పట్టించుకోని పంటకు సాగునీరు ఇచ్చి పంటలను రక్షించాలని కోరారు. ప్రభుత్వం రబీకి నీరు విడుదల చేస్తామని చెప్పడంతోనే పంటలు వేశామని,చివరికి ఎస్సారెస్పీ నీరు విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని మండి పడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.గత వారం రోజుల క్రితం రైతులు ఆందోళనలు చేపడితే ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి కాల్వ నీటిని విడుదల చేస్తామని చెప్పి ఇచ్చిన హామీని మర్చిపోయారన్నారు. అధికారులు ఎండిపోతున్న పంటలకు నీటిని విడుదల చేసి కాపాడాలని కోరారు. సాగునీటిని విడుదల చేయకుండా ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత వారం రోజుల క్రితం ఆందోళనలు రైతులు నిర్వహిస్తే అధికారులు ఈనెల 9 వరకు రైతులకు సాగు నీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చరని,14 తారీకు అయినా నేటికీ నీరు విడుదల చేయక మాటలు నిలుపుకోలేదని రైతులు ఆరోపించారు. ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం స్పందించి మా పంటలను ఎండిపోకుండా కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేశారు.ఆందోళన వద్దకు మంథని తాసిల్దార్ రాజయ్య చేరుకొని మీ పంటలకు నీరు వచ్చేలా తక్షణమే చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ హామీ ఇచ్చినప్పటికీ రైతులు ససేమిరా అంటూ భీష్మించుకొని రహదారిపై కూర్చుని నినాదాలు చేశారు. ఎండను సైతం లెక్కచేయకుండా రైతులు రాస్తారోకో నిర్వహించడంతో ఇరువైపుల వాహనాలు ఎక్కడికక్కడ స్తంభించి పోవడంతో జనజీవనం సుమారు మూడు గంటల పాటు అతల కుతలమైంది. లారీలు, బస్సులు,బైకులు,ఆటోలు,నిలిచిపోవడంతో సుమారు మూడు కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులకు,ప్రజలకు, బాటసారిలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆర్టీసీలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఎండ వేడిమికి తట్టుకోలేక అతలకూతలమైనారు. చివరికి సంబంధిత అధికారులు, పోలీసులు చేరుకొని రైతులను శాంతింపజేసి సాగునీరు అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. మంథని సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# చేతిలో చిల్లిగవ్వ లేదు

## బీజేపీపై మల్లిఖార్జున ఖర్గే ఆరోపణలు



బెంగళూరు - ప్రభాతసూర్యుడు : లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్‌కి పెద్ద చిక్కు వచ్చి పడింది. ప్రచారం కోసం ఖర్చు పెట్టేందుకు ఒక్క రూపాయి కూడా లేదని ఆ పార్టీ వాపోతోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్వయంగా ఈ విషయం వెల్లడించారు. పార్టీకి సంబంధించిన అన్ని బ్యాంక్ ఖాతాల్నీ బీజేపీ ఫ్రీజ్ చేయించిందని ఆరోపించారు. ఐటీ డిపార్ట్‌మెంట్ కావాలనే తమ బ్యాంక్ అకౌంట్స్‌ని నిలిపివేసిందని మండి పడ్డారు. భారీ జరిమానాలు చెల్లించాలని నోటీసులు పంపారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించిన ఖర్గే...వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌ని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పోటీ చేసే హక్కు అన్ని పార్టీలకూ ఉంటుందని, కానీ బీజేపీ కుట్రపూరితంగా తమ బ్యాంక్ అకౌంట్స్‌ని ఫ్రీజ్ చేయించిందని, ఇన్‌కమ్ ట్యాక్స్ పేరు చెప్పి ఇబ్బందులకు గురి చేస్తోందని అసహనం వ్యక్తం చేశారు. ఎలక్టోరల్ బాండ్స్ విషయంలో జరిగిన అవకతవకల్ని బయట పెట్టే ధైర్యం లేని బీజేపీ తమని మాత్రం ఇలా ఇబ్బంది పెడుతోందని ఫైర్ అయ్యారు. "మాకు వచ్చిన ప్రతి రూపాయి ప్రజలు ఇచ్చిందే. విరాళాల రూపంలో మాకు వచ్చిన డబ్బే అదంతా. కానీ బీజేపీ ఆ నిధుల్ని పూర్తిగా నిలిపివేసింది. ఇప్పుడు ఖర్చు పెట్టడానికి మా దగ్గర ఒక్క రూపాయి కూడా లేదు. అటు బీజేపీ మాత్రం ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా ఎంత మొత్తంలో విరాళాలు వచ్చాయో చెప్పడానికి వెనకడుగు వేస్తోంది. వాళ్ల మోసాలు బయట పడతాయని భయపడుతోంది. అందుకే జులై వరకూ సమయం కావాలని రిక్వెస్ట్ పెట్టుకున్నారు" మల్లికార్జున్ ఖర్గే.

## అంతా వాళ్లే..



మొదటిపేజీ తరువాయి..
ఉన్న ప్రణీత్ రావును మరోసారి విచారించేందుకు ప్రత్యేక అధికారుల బృందం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆయన్ను వారంరోజుల కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ లో కోరినట్లు తెలుస్తోంది. ప్రణీత్ రావు విచారణలో వెల్లడించిన అధికారులను విచారించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎస్ఐబీలోని ఎస్‌వోటీ ఆపరేషన్ హెడ్‌గా ఉన్న సమయంలో డీఎస్పీ ప్రణీత్ రావు రాజకీయ నాయకులు, ఎన్జీవోలు, పౌర హక్కుల నేతలతో పాటు మావోయిస్టులు, ఉగ్రవాద కార్యకలాపాలను పర్యవేక్షించారు. ఈ క్రమంలో ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. తెలంగాణ అసెంబ్లీ ఫలితాల రోజు రాత్రి 9 గటల సమయంలో ఆయన లాగర్ రూమ్‌కు వెళ్లి హార్డ్ డిస్క్‌లతో పాటు డాక్యుమెంట్లను ధ్వంసం చేశారు. ఆ సమయంలో ఎస్‌వోటీ లాగర్ రూమ్ సీసీ కెమెరాలను ఆఫ్ చేయించారు. దాంతో ఆయన రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఫోన్ల ట్యాప్ చేశారని ఆరోపణలకు పట్టు చిక్కినట్లయింది. లాగర్ రూమ్‌లో ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లేకుండా చేసి వెళ్లిపోయారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అప్పటి ప్రతిపక్ష నేతలైన కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లను ప్రణీత్ రావు ట్యాపింగ్ చేశారని ఆరోపణలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పోలీస్ శాఖ ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేపట్టింది. కేసు దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు మార్చి 12న రాత్రి సిరిసిల్ల జిల్లాలోని ఆయన నివాసంలోనే ఆయన్ను అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి రాత్రికి రాత్రే ఆయన్ని హైదరాబాద్‌కు తరలించారు. ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక ఆధారాలను సేకరించిన అనంతరం చర్యలకు సిద్ధమైంది. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు పాత్రపై ఆధారాలు సేకరించిన తరువాతే అరెస్ట్ చేశామని పోలీసులు స్పష్టం చేశారు. ఎస్ఐబీ లాగర్ రూమ్‌లో హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేసి, ఆ తరువాత నుంచి ప్రణీత్‌రావు పక్కా ప్లాన్‌తో వ్యవహరించినట్టు పోలీసులు చెబుతున్నారు. గడిచిన నెలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో డీసీఆర్‌బీలో రిపోర్ట్ చేసిన ఆయన.. అక్కడ జాయిన్ అయిన రెండు రోజులకే సిక్ లీవ్ పెట్టారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కీలక ఆధారాలు లభ్యం కావడంతో ప్రణీత్ రావును డీఐజీ రవి గుప్త సస్పెండ్ చేశారు. సస్పెన్షన్‌కు వారం రోజులు ముందు నుంచే డీసీఆర్‌బీకి ప్రణీత్ రావు వెళ్లలేదని సమాచారం. సిరిసిల్ల హెడ్‌క్వార్టర్ విడిచి వెళ్లరాదని సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికీ ఆయన తప్పించుకుని తిరుగుతున్నట్టు తేలింది.

# అభ్యర్థుల కోసం కాంగ్రెస్ వడపోత



మొదటిపేజీ తరువాయి..
పంపింది. ఆ తర్వాతే కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ అభ్యర్థుల పక్రియపై కసరత్తు చేసి ఇప్పటికే నాలుగు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇక నేడో, రేపో మిగిలిన స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేసే పక్రియ మొదలు పెట్టనుండగా.. ఇప్పుడు మళ్లీ అభిప్రాయ సేకరణ అంటూ ఇంచార్జ్ దీపదాస్ మున్షీ కథను మొదటికి తీసుకొచ్చారు. అభ్యర్థులను ప్రకటించిన నాలుగు స్థానాలకు మినహా మిగతా 13 స్థానాలకు పార్లమెంట్ల వారీగా నేతల అభిప్రాయం తీసుకుంటున్నారు ఇంచార్జ్ దీపదాస్ మున్షీ. అయితే మిగిలిన 13 స్థానాల్లో కూడా దాదాపు 8 నుంచి 9 స్థానాల్లో అభ్యర్థుల విషయంలో ఇప్పటికే క్లారిటీ రాగా.. కేవలం 4, 5 స్థానాల్లో ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతుండటంతో సందిగ్ధత నెలకొంది. మరోవైపు పోటీ ఉన్న స్థానాలపై ఏఐసీసీ ఫ్లాష్ సర్వే చేయించింది. అంటే మిగిలిన అభ్యర్థుల ఎంపిక విషయంలో కూడా ఇక రాష్ట్ర పార్టీ ప్రమేయం ఉండదని స్పష్టంగా అర్థమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా అభిప్రాయ సేకరణ చేయడమేంటనే చర్చ జరుగుతోంది. గాంధీభవన్‌లో జరిగిన మీటింగ్ అంతా ఉట్టిదే అనే టాక్ హస్తంపార్టీ నేతల్లో వినిపిస్తోంది. కేవలం ఎంపీ స్థానం పరిధిలోని నేతల అభిప్రాయం తీసుకోలేదని ఎవరూ అడగకుండా ఉండడానికే ఈ విధంగా ఉత్తుత్తి మీటింగ్‌లు నిర్వహిస్తున్నారనే అభిప్రాయం నేతల్లో వ్యక్తమైంది. మీటింగ్‌కు వచ్చిన నేతలలో ఎక్కువ మంది పార్టీ హైకమాండ్ నిర్ణయానికే వదిలివేస్తున్నామని చెప్పగా.. కొందరు ఎవరో ఒకరి పేరు చెప్పినట్లు సమాచారం. అయితే అటు మున్షీ గానీ.. ఇటు ఏఐసీసీ సెక్రటరీల నుంచి కానీ పోటీలో ఉన్న వారిలో ఎవరికి సపోర్ట్ చేస్తారని అడగలేదని సమాచారం. కేవలం నేతలు చెప్పిన విషయాన్ని రికార్డు చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఏఐసీసీ దృష్టిలో ఎవరి పేరు ఉందో తెలియక ఎవరి పేరు చెబితే ఏం జరుగుతుందో అని కొందరు, ఏఐసీసీ నిర్ణయం తీసుకున్నాక మన అభిప్రాయం చెప్పడం ఎందుకని మరికొందరు అధిష్టానం నిర్ణయానికే వదిలేసినట్లు సమాచారం. మొత్తానికి అభ్యర్థుల ఎంపిక అయిపోయాక తమ అభిప్రాయంతో పనేముందనే టాక్ నేతల్లో వ్యక్తమవుతోంది. అందుకే చాలా మంది నేతలు సమావేశాన్ని లైట్ తీసుకున్నారు. ఇక మంత్రులైతే గాంధీభవన్ వైపు కన్నెత్తి చూడలేదు.

# ఫ్యామిలీ ప్యాక్!




మొదటిపేజీ తరువాయి..
కొన్ని స్థానాలకు సంబంధించి భారత రాష్ట్ర సమితి తరపున ప్రకటించిన అభ్యర్థుల పేర్లను చూసి సొంత పార్టీ నాయకులే విస్మయం వ్యక్తం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.. వారు కనీసం పోటీ ఇస్తారా అని కామెంట్లు చేస్తున్నట్టు తెలుస్తోంది.. మాల్కాజ్ గిరి పార్లమెంటు స్థానానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేరును కేసీఆర్ ప్రకటించారు. వాస్తవానికి శంభీపూర్ రాజు ఇంతవరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ పడలేదు. పైగా ఆయన ఎంపీ స్థాయి అభ్యర్థి ఎలా అవుతారని స్థానిక నాయకులు ప్రశ్నిస్తున్నారు. జహీరాబాద్ స్థానానికి గాలి అనిల్ కుమార్, చేవెళ్ల స్థానానికి కాసాని జ్ఞానేశ్వర్ పేర్లను కేసీఆర్ ఖరారు చేయడం పట్ల పై వ్యాఖ్యలే వ్యక్తమవుతున్నాయి. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పై రెండు స్థానాల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు విజయం సాధించారు.. ఇక్కడ వారికి లీడ్ కూడా ఎక్కువగానే వచ్చింది. కానీ పార్లమెంటు స్థానాలకు భారత రాష్ట్ర సమితి ప్రకటించిన అభ్యర్థులను చూస్తే.. వీరు గెలుస్తారా? గెలిచేందుకేనా వీరిని బరిలోకి దింపింది? అనే సందేహాలను కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం భారత రాష్ట్ర సమితిలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో కెసిఆర్ కుటుంబ సభ్యులు రంగంలోకి దిగితేనే కొన్ని స్థానాల్లో టఫ్ ఫైట్ ఉంటుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వాస్తవానికి 2019 ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి కవిత పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ఆమెను ఎమ్మెల్సీ చేశారు. అయితే ఇప్పుడు కూడా ఆమెను నిజామాబాద్ పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయిస్తే బాగుంటుందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అయితే ఆమెను ఎందుకు పోటీ చేయించడం లేదనే ప్రశ్నకు కెసిఆర్ వద్ద సమాధానం లేదు. కవిత కొద్దిరోజులుగా పలు కార్యక్రమాలు చేపడుతూ వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా అసెంబ్లీలో పూలే విగ్రహం కోసం బీసీ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఇక్కడ భారత రాష్ట్ర సమితి తరపున కాకుండా జాగృతి ఆధ్వర్యంలో ఆమె సమావేశం నిర్వహించడం విశేషం. ఇక కొంత కాలం నుంచి కవిత పార్టీ కార్యక్రమాల్లో కనిపించడం లేదు. మరోవైపు నిజామాబాద్ పార్లమెంటు స్థానానికి సంబంధించి అభ్యర్థి విషయంలో గులాబీ పార్టీ కసరత్తు చేయడం లేదు. నిజామాబాదులో గెలిచే పరిస్థితి లేకపోతే మెదక్ లో ఆమెకు అవకాశం ఉంది. కానీ ఆ దిశగా కేసీఆర్ ఆలోచించడం లేదు. మొన్నటిదాకా మెదక్ నుంచి కేసీఆర్ పోటీ చేస్తారని వార్తలు వినిపించాయి. కానీ తర్వాత ఆ ఆలోచనను ఆయన విరమించుకున్నారు. కేటీఆర్ మల్కాజ్ గిరి స్థానం నుంచి పోటీ చేద్దామని భావించారు. కానీ ఆయన కూడా సైలెంట్ అయిపోయారు. కాంగ్రెస్ పార్టీ రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుండడం, బిజెపి కదనరంగంలో జోరుగా ఉండడంతో పార్లమెంటు ఎన్నికలు ఈ రెండు పార్టీల మధ్య జరుగుతాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి అనుకూలంగా కేసీఆర్ ఎలాంటి వ్యూహం పన్నుతారో చూడాల్సి ఉంది.

# ఫెయిల్యూర్ బాధ్యతలు ఎవరివి



మొదటిపేజీ తరువాయి..
కొందరైతే, ఆయన ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసే వారు కూడా అనేక మంది కనిపిస్తున్నారు. వీరంతా గత పదేళ్లుగా కేసీఆర్, కేటీఆర్‌లు వీరుడు శూరుడు అని పొగిడిన వారే. ఇప్పుడు తెలుస్తుంది.. జనంలో ఇమేజ్ ఎంతుందో? అధికారంలోఉన్న నాడు.. ఒక్కరేమిటి నాడు అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా చేసిన వారే ఇప్పుడు ముఖం చాటేస్తున్నారు. పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారు. హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఎన్‌ఆర్ఐగా ఉన్నా ఆయనను 2019 ఉప ఎన్నికల్లో బరిలోకి దింపి కేసీఆర్ గెలిపించుకున్నారు. ఆయన ఇప్పుడు హ్యాండ్ ఇచ్చి బీజేపీలో చేరిపోయారు. అలాగే నాడు కాంగ్రెస్ నుంచి వచ్చిన గుత్తా సుఖేందర్ రెడ్డికి పార్టీలో పెద్దపీట వేశారు. ఆయనకు ఎమ్మెల్సీని చేసి మండలి ఛైర్మన్ ను చేశారు. ఇప్పుడు అదే గుత్తా కుటుంబంలోని ఆయన తనయుడు గుత్తా అమిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఫైళ్ల శేఖర్ రెడ్డి కూడా పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరతారంటున్నారు. నమ్మకమైన నేతలు... గత ఎన్నికల్లో సీట్లు రాని వాళ్లు సరే. పదేళ్ల పాటు సీట్లిచ్చి.. పార్టీలో ప్రాధాన్యత ఇచ్చిన వాళ్లు కూడా పార్టీని వదిలి వెళ్లడంపై ఇప్పుడు గులాబీ పార్టీలో చర్చ జరుగుతుంది. తాజాగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కూడా పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారంటే ఎవరిది తప్పు అన్నది పార్టీ క్యాడర్ లో హాట్ టాపిక్ గా మారింది. మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఇటు అధికారంలో ఉన్న కాంగ్రెస్, అటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. అధికారాన్ని వదులుకోవడం ఇష్టం లేని కొందరు నేతలు వెళ్లడం సహజమే. అయితే ఉద్యమ పార్టీగా ఏర్పడిన బీఆర్ఎస్‌కు ఈ పరిస్థితి రావడాన్ని బహుశా ఎవరూ ఊహించి ఉండరు. తెలంగాణ వస్తుందా? రాదా? అన్నది తెలియకున్నా పార్టీలో కొనసాగిన నేతలు కొందరయితే.. అధికారాన్ని కోల్పోయిన వెంటనే కొందరు నేతలు జారుకుంటుండటం నిజంగా పార్టీ అగ్రనేతలు కూడా ఊహించి ఉండరు. బీఆర్ఎస్ అంటే సహజంగా కేసీఆర్ నాయకత్వమే అని భావిస్తారు. అయితే గత పదేళ్ల నుంచి ఆయన నేతలకు అందుబాటులో ఉండకపోవడంతో కేటీఆర్ ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేశారు. కేటీఆర్ కు పాలన అనుభవమే కాదు.. పార్టీని నడపటంలో తర్ఫీదు ఇవ్వడానికే కేసీఆర్ తనయుడికి ఆ పోస్టును ఇచ్చారని అప్పట్లో అందరూ అనుకున్నారు. కానీ ఇప్పుడు కేటీఆర్ కూడా పార్టీ నేతలు వెళ్లిపోతున్నా ఆపలేకపోతున్నారు. అంటే కేసీఆర్ నాయకత్వంపై నమ్మకం పోయిందా? లేక కేటీఆర్ వారసుడిగా నేతలు అంగీకరించలేకపోతున్నారా? అన్నది కూడా పార్టీలో చర్చనీయాంశంగా మారింది. మొత్తం మీద తండ్రీ కొడుకులపై నిన్నటి వరకూ ఉన్న నమ్మకం నేడు సన్నగిల్లడం మాత్రం నిజంగా నమ్మలేని నిజమే. మరి ఇంకా ఎంత మంది పార్టీని వీడతారో అన్న టెన్షన్ మాత్రం పార్టీ అగ్రనేతల్లో నెలకొంది.

## యాదాద్రిలో పద్నాలుగు పీటలు ఏర్పాటు



యాదాద్రి - ప్రభాతసూర్యుడు : యాదగిరిగుట్ట ఆలయంలో.. పీటల వివాదంపై అధికారుల అలెర్ట్ అయ్యారు. ఇటీవల ఆలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖకు చిన్న పీటలు వేసి అవమానించారని వివాదాస్పదంగా మారిన ఘటన తెలిసిందే. ఈ పీటల వివాదం ప్రతిపక్షాలకు ఆయుధంగా మారింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాదగిరిగుట్ట దేవస్థాన అధికారులు అప్రమత్తం అయ్యారు. పది సమాంతర పీటలు కొనుగోలు చేసారు. ప్రత్యేక పూజల అనంతరం వాడుకలో తేవనున్నారు. పాతవి 4.. కొత్తవి 10 పీటలతో సహా.. ఒకేసారి 14 మంది వీవీఐపీలకు వేద ఆశీర్వచనం చేసేలా చర్యలు చేపట్టారు.

## కేర్‌టేకర్‌ను చూసి కన్నీరు పెట్టుకున్న ఏనుగు!



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : జంతువులకూ మనసు ఉంటుంది. కరుణ, ఆపేక్ష ఉంటాయి. ఈ విషయం ఎన్నోసార్లు రుజువైంది కూడా. కొన్నాళ్లు పోషించిన తర్వాత వాటిని అడవిలో వదిలేసినా, మళ్లీ కనబడితే చాలు అక్కున చేర్చుకుంటాయి. పెద్ద పులులు, సింహాల వంటి క్రూర జంతువులు కూడా ఇందుకు మినహాయింపు కాదు. తాజాగా ఇలాంటి వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఓ ఏనుగు ఎన్నో ఏళ్లపాటు ఓ కేర్ టేకర్ సంరక్షణలో ఉంది. అయితే అతను అకస్మాత్తుగా తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలయ్యాడు. కేర్ టేకర్ కనిపించకపోవడంతో ఏనుగు చాలా దిగులు పడింది. అతనికి ఒంట్లో బాగోలేదన్న సంగతిని ఇతర కేర్ టేకర్ల ద్వారా తెలుసుకున్న ఏనుగు, అతన్ని చూసేందుకు ఏకంగా ఆస్పత్రికి వచ్చింది. తన కేర్ టేకర్ చికిత్స పొందుతున్న గది గుమ్మం ఎత్తు తక్కువగా ఉండటంతో మోకాళ్లపై వంగి లోపలికి వచ్చిన ఏనుగు, అవసాన దశలో ఉన్న కేర్ టేకర్ ను చూసి కన్నీరు పెట్టుకుంది.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# 18 ఓటీటీ చానెల్స్... బంద్



హైదరాబాద్ – ప్రభాతసూర్యుడు :
కేంద్ర ప్రభుత్వం 18 ఒటి ప్లాట్‌ఫామ్స్‌పై నిషేధం విధించింది. అశ్లీల కంటెంట్‌ని ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేసింది. ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌కి చెందిన 19 వెబ్‌సైట్‌లు, 10 యాప్స్, 57 సోషల్ మీడియా హ్యాండిల్స్‌ని బ్లాక్ చేస్తున్నట్టు వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఈ నిషేధం వర్తిస్తుందని తేల్చి చెప్పింది. చాలా రోజులుగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్లాట్‌ఫామ్స్‌కి హెచ్చరికలు జారీ చేసింది. అశ్లీల కంటెంట్‌ని తొలగించాలని ఆదేశించింది. అయినా స్పందించకపోవడం వల్ల ఇప్పుడు వేటు వేసింది. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మార్చి 12వ తేదీనే ఈ వేటు వేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 10 యాప్స్‌ని వెంటనే బ్లాక్ చేయాలని తేల్చి చెప్పారు. ఇందులో గూగుల్ ప్లే స్టోర్‌లో 7 యాప్స్, యాప్‌స్టోర్‌లో మూడు యాప్స్ ఉన్నాయి. ఎనిటనీతీఎజీబితినీని ౧వఇష్టనీనీశ్రీనీణ౦ ౦ఇబి, 2000లోని నిబంధనల ప్రకారమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్రం వెల్లడించింది. సంబంధింత శాఖ అధికారులతో పాటు మహిళా హక్కుల నిపుణులను సంప్రదించిన తరవాతే ఈ నిషేధం విధించింది.

# సైదాపూర్‌లో మంత్రి పొన్నం పర్యటన



కరీంగనర్ - ప్రభాతసూర్యుడు :
హుస్నాబాద్ నియోజకవర్గం వెంకేపల్లి – సైదాపూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసారు. సైదాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో 18 పనులకు 75 లక్షల విలువైన నిర్మాణాలకు శంఖుస్థాపన చేసారు. కార్యక్రమంలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ,జిల్లా ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ సైదా పూర్ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశాం. ఈ నియోజకవర్గం ప్రత్యేక ప్రాధాన్యత తో పనులు అన్ని పూర్తి చేస్తున్నాం. మీ అందరి ఆశీర్వచనం ఎమ్మెల్యేగా గెలిచా. పార్టీలో సీనియర్ కావడం వల్ల మంత్రిని అయ్యా. రాజకీయాలకు అతీతంగా ఎలాంటి ఇబ్బందులూ ఉన్న నాకు చెప్పవచ్చు. కరీంనగర్‌లో ఉన్న మండలాల విషయంలో కూడా కలెక్టర్ పనులు చేపించాలి. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేస్తాం. కాంగ్రెస్ రాగానే వర్షాలు రాకుండా కరువుకు కారణం కాంగ్రెస్ కాదు. సెప్టెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలో లేదు. నీళ్ల సమ స్య ఊర్లలో రావద్దన్నారు. వాళ్ళు ఏమి అడిగిన చేయండి.. ఒక్క బిందె పట్టు కొని బయటకు వచ్చే సమస్య రావద్దు. నీళ్ల సమస్య రాకుండా నియోజకవర్గా నికి 3.5 కోట్లు తీసుకొచ్చాం. నేను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుండి పాఠశాలల సమస్యలు తెలుసు. సాగు నీరు సమస్యను కూడా పరిష్కరిస్తం. వాటర్ ఫ్యుర్ ఫైడ్ ప్లాంట్ పెడతాం. ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్స్ పూర్తి కావాలి.. గత ప్రభుత్వం లాగా కేం ద్రంతో కోట్లా డే వాళ్ళం కాదు..వాళ్ల దగ్గర నిధులు తీసుకొస్తాం. ఫెడరల్ సిస్టంలో రాష్ట్రంలో కేంద్రం సహకరిం చా ల్సిందే. ప్రజా సమస్యలపై కిందికి దిగి మీ సమస్యలు పరిష్కరిస్తా. విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పాఠశాలల మరమత్తులు పూర్తి చేయా లని మంత్రి పొన్నం ఆదేశించారు.

# సొంత ఇలాఖాకు దూరంగా ఈటెల

కరీంనగర్ - ప్రభాతసూర్యుడు :
ఈటల రాజేందర్.. తెలంగాణకు పరిచయం అక్కర లేని పేరు. 1964 మార్చి 20న ప్రస్తుత హనుమకొండ జిల్లా కమలాపూర్‌లోలో జన్మించారు. ఆయనకు తల్లిదండ్రులు జన్మనిస్తే.. రాజకీయ జన్మనిచ్చింది హుజూరాబాద్. 2001లో ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపకుల్లో ఒకరు ఈటల రాజేందర్. 2004 నుంచి, 2021 వరకు హుజూరాబాద్ ప్రజలు ఆయనను గెలిపిస్తు వచ్చారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన అక్కడి ప్రజలు.. 2023 ఎన్నికల్లో ఓడించారు. అప్పటి నుంచి ఆయన హుజూరాబాద్‌తో అంటి ముట్టనట్టు ఉంటున్నారు. హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్‌కు రెండు దశాబ్దాల అనుబంధం ఉంది. వరుస విజయాలతో తనకు ఎదురు లేదని భావించిన తరుణంలో అనూహ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. దీనిని ఈటల అనుచరులు, కుటుంబ సభ్యులు జీర్ణించుకోవడం లేదు. ఓటమి తర్వాత ఈటల హుజూరాబాద్‌వైపు కన్నెత్తి చూడడంలేదు. దీంతో ఆయన అనుచరులు ఆందోళన చెందుతున్నారు. ఈటల అనుచరులకు పార్టీతో సంబంధం ఉండదు. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ పనిచేస్తారు. ఇలా 20 ఏళ్లుగా హుజూరాబాద్‌లో తనకంటూ ఒక కోటరీని ఏర్పాటు చేసుకున్నారు. కమలాపూర్, జమ్మికుంటలో ఆయనకు ప్రత్యేక అనుచరగణం ఉంది.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఈటల రాజేందర్ బీజేపీ టికెట్‌పై హుజూరాబాద్, గజ్వేల్ నుంచి పోటీ చేశారు. కేసీఆర్‌పై కసి తీర్చుకోవాలని భావించారు. కానీ, రెండు పడవలపై ప్రయాణం బెడిసి కొట్టింది. రెండు చోట్ల పోటీ చేసి, రెండింటిలో



హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్‌కు రెండు దశాబ్దాల అనుబంధం ఉంది. వరుస విజయాలతో తనకు ఎదురు లేదని భావించిన తరుణంలో అనూహ్యంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. దీనిని ఈటల అనుచరులు, కుటుంబ సభ్యులు జీర్ణించుకోవడం లేదు. ఓటమి తర్వాత ఈటల హుజూరాబాద్‌వైపు కన్నెత్తి చూడడంలేదు.

ఓడిపోయారు. దీంతో బీజేపీ ఈసారి ఆయనకు మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ ప్రకటించింది. దీంతో ఆయన అనుచరులు సంతోషం వ్యక్తం చేస్తున్నా.. హుజూరాబాద్‌కు దూరం అవుతున్నందుకు స్థానికులు బాధపడుతున్నారు.ఇక ఈటల మల్కాజ్‌గిరి వెళ్లే హుజూరాబాద్‌లో కూడా తన మార్కు పోకుండా ఉండేందుకు ఈటల మరో ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ తన భార్య ఈటల జమునను ఇన్‌చార్జిగా నియమించే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఈటల హుజూరాబాద్‌ను వీడితే ఆయన అనుచరులను తమవైపు తిప్పుకునేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారు.



# ఇవాళ్టి నుంచి టీజీ.. రిజిస్ట్రేషన్

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
తెలంగాణలోని వాహనాలు టీజీ పేరుతో రిజిస్ట్రేషన్ అవుతాయని రాష్ట్ర రోడ్డు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం టీజీ గా మార్చేందుకు నిర్ణయాన్ని తీసుకుందని మంత్రి చెప్పారు. రాష్ట్ర శా-సనసభ ఆమోదంతో టీజీగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి వినతి పంపామని.. కేంద్ర ప్రభుత్వం నేడు టీజీగా మార్చుకునేందుకు ఆమోదం తెలిపిందని పొన్నం ప్రభాకర్ తెలిపారు. వరంగల్ లో పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలు ఏపీకి బదులు టీజీగా రాసుకున్నారని. తెలంగాణ ఏర్పాటు తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా టీఎస్ గా నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం టీజీగా నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆర్టీసీ కార్మికులకు 21 శాతం ఫిట్ మెంట్ ఇచ్చామని అన్నారు.

# టెన్త్ విద్యార్థులకు ఐదు నిమిషాల గ్రేస్ పిరియడ్



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
తెలంగాణలో మార్చి 18 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఇప్పటికే పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు దాదాపు 5.08 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే ఈసారి పదోతరగతి పరీక్షల్లో ఒక్క నిమిషం నిబంధనను తొలగించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతించాలని ఎస్సెస్సీ బోర్డు అధికారులు నిర్ణయించారు. ఆ తర్వాత వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షాకేంద్రాల్లోకి పంపించబోమని స్పష్టం చేశారు. విద్యార్థులు పరీక్షాసమయానికి ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఈ సారి ప్రశ్నపత్రాలు తారుమారుకాకుండా ఉ ఒడేందుకు పటిష్ట చర్యలు చేపట్టారు. పేపర్‌కోడ్, సబ్జెక్టు, మీడియం తప్పుగా వచ్చినట్టయితే ఇన్విజిలేటర్లు వెంటనే చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ అధికారులను (సీఎస్‌డీవో) సంప్రదించాలని సూచించారు.

# ఉస్మానియా ఫౌండేషన్ భవనానికి శంకుస్థాపన



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :
ఉస్మానియా ఫౌండేషన్ భవన్ కు ఓయూలో ఓయూ విసి ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ శంకుస్థాపన చేశా-రు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో మరొక మైలు రాయికి ఈరోజు బీజం పడిందని అన్నారు. 106 సంవత్సరాల చరిత్రలో కొంతమంది కృషి వల్ల అలు మిని అసోసియేషన్ ఆక్టివిటి జరుగు తుంది అన్నారు. ఈ ప్రయత్నం ఇం తకుముందు కూడా జరిగింది కానీ అది కార్యరూపం దాల్చలేదు. మేము వచ్చిన తర్వాత మేము ఏర్పాటు చేసు కున్న 21 పాయింట్ ఏజెండాలో భాగంగా వచ్చే 10 సంవత్సరాలలో ఏ ఏ కార్యక్రమాలు చేపట్టాలనేది ఒక ప్రణాళిక రూపొందించుకు న్నామ న్నారు. అందులో భాగంగానే ఉస్మా నియా ఫౌండేషన్ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఫౌండేషన్ ద్వారా భారత దేశంలో, ప్రపంచంలోని పూర్వ విద్యా ర్థుల నుండి ఫండ్స్ సేకరించి వాటిని వివిధ రూపాలలో యూనివర్సిటీ అభి వృద్ధికి ఉపయోగిస్తామన్నారు. ఈ ఫం డ్స్ కు టాక్స్ ఎగ్జామ్ కూడా ఉంటుం దన్నారు. ఈ ఫౌండేషన్ కు ఎవరైతే విరాళాలు అందిస్తారో వారి పేర్లను ఆయా బిల్డింగులకు, ఆయా రూము లకు పేరు పెట్టడం జరుగుతుంది.

# కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం



న్యూఢిల్లీ - ప్రభాతసూర్యుడు :
కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా సుఖ్‌భీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను నియమించారు. హైపవర్డ్ కమిటీ ఈ ఇద్దరినీ కమిషనర్లుగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. కేరళకు చెందిన జ్ఞానేశ్ కుమార్, పంజాబ్‌కి చెందిన సుఖ్‌భీర్ సింగ్ సంధుని ఎంపిక చేసినట్టు అధిర్ రంజన్ చౌదరి వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అరుణ్ గోయల్, అనూప్ చంద్ర పాండే రాజీనామాతో కమిషనర్ల పోస్ట్‌లు ఖాళీ అయ్యాయి. ఈ క్రమంలోనే ఎన్నికల కమిషనర్ల నియామకానికి కేంద్రం ప్రత్యేకంగా ఓ ప్యానెల్‌ని నియమించింది. ఈ ప్యానెల్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌధురి కూడా ఉన్నారు. ఆయనే అధికారికంగా ఈ కమిషనర్ల పేర్లని ప్రకటించారు. "కేరళకి చెందిన జ్ఞానేశ్ కుమార్, పంజాబ్‌కి చెందిన సుఖ్‌భీర్ సింగ్ సంధుని ఎన్నికల కమిషనర్లుగా నియమించాం" వెల్లడించారు. నిజానికి మార్చి 15వ తేదీన సాయంత్రం 6 గంటలకు సెలెక్షన్ కమిటీ సమావేశమవ్వాల్సి ఉంది. కానీ...ఈ భేటీని రీషెడ్యూల్ చేశారు. ప్రధాని నేతృత్వంలో సమావేశం జరిగింది. కేబినెట్ సెక్రటరీ నేతృత్వంలోని సెర్చ్ కమిటీ ఐదుగురి పేర్లని ప్రతిపాదించింది. వీళ్లలో ఇద్దరి పేర్లని సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది. మరి కొద్ది రోజుల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి.

# మల్లారెడ్డి కాంగ్రెస్.. వయా శివకుమార్..

మొదటిపేజీ తరువాయి..
కునేందుకు రేవంత్ రెడ్డి అంగీకరించలేదని తెలుస్తోంది.దీంతో ?యన డీకే శివకుమార్ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్లుగా చెబుతున్నారు. మల్లారెడ్డి , ఆయన కుమారుడు బెంగళూరు వెళ్లి డీకే శివకుమార్ ను కలిశారు. ఈ ఫోటో బయటకు రావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో మల్లారెడ్డి రాజకీయ భవిష్యత్ ప్రమాదంలో పడింది. ఆయనకు మెడికల్ కాలేజీలు, ఇంజినీరింగ్ కాలేజీలతోపాటు ఇతర వ్యాపారాలు, ఆస్తులు ఉన్నాయి. వీటికి సంబంధించి ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. కేసులు కూడా నమోదవుతున్నాయి. మూడు రోజుల కిందట తమ కాలేజీ కోసం ప్రభుత్వ భూమి ఆక్రమించి నిర్మించిన రోడ్డును అధికారులు తొలగించారు. తర్వాత మల్లారెడ్డి అల్లురు మర్రి రాజశేఖర్ రెడ్డి చెరువును ఆక్రమించి కట్టిన ఇంజినరింగ్ కాలేజీ భవనాలను కూలగొట్టారు.మొదటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఉన్న రాజకీయ వైరం, గతంలో రేవంత్ రెడ్డిపై ఘాటైన పదజాలంతో వ్యాఖ్యలు చేయడంతో మల్లారెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు ఎవరూ ఆసక్తి చూపించలేదు. అయితే మల్లారెడ్డి కర్నాటక రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ కీలక నేతతో రాయబారం నడిపానని కాంగ్రెస్ లో చేర్చుకునేందుకు అంగీకరించారని ఆయన చెబుతూ వస్తున్నారు. గతంలో ఎంపీగా, మంత్రిగా మల్లారెడ్డి మేడ్చల్ జిల్లాను తన గుప్పిట్లో పెట్టుకొని భూములను కారు చౌకగా తన పేరిట, అనుచరుల పేరిట కొనుగోలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వార్తలు వస్తుండటంతో ఆ పార్టీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మల్లారెడ్డి వైఖరి నచ్చకనే గత ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. మొన్నటి ఎన్నికలలో పోటీ చేసిన కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్ మల్లారెడ్డి రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మల్లారెడ్డి పార్టీలో చేరడమే కాంగ్రెస్ తరపున తన కుమారుడు భద్రారెడ్డిని మల్కాజిగిరి నుంచి నిలబెడతానని అంటున్నట్లుగా తెలుస్తోందీ.

# జమిలీ రిపోర్ట్



మొదటిపేజీ తరువాయి..
చేశారు. గతేడాది సెప్టెంబర్ 2వ తేదీన కేంద్రం కోవింత్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. "పార్టీల సలహాలు, నిపుణుల అభిప్రాయాలు సేకరించాం. ఎంతో మేధోమథనం చేసిన తరవాత కమిటీ సభ్యులంతా జమిలి ఎన్నికల నిర్వహణను ప్రతిపాదించింది. ఏకగ్రీవంగా ఇందుకు ఆమోదం తెలిపింది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల ప్రక్రియలో భారీ మార్పులు వస్తాయి"జమిలి ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగంలో ౦తీబితిఇశ్రీవ 324౦ ని చేర్చాలని కమిటీ ప్రతిపాదించింది. ఈ అధికరణని చేర్చడం ద్వారా పంచాయతీ ఎన్నికలు, మున్సిపాలిటీ ఎన్నికలు, సార్వత్రిక ఎన్నికలు ఒకేసారి నిర్వహించేందుకు వీలవుతుందని వెల్లడించింది. లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని సూచించింది. మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికలు పూర్తైన 100 రోజుల్లోగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించింది. రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, ఫైనాన్స్ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ అడ్వకేట్ హరీశ్ సాల్వే ఉన్నారు. హంగ్ వచ్చినప్పుడు లేదా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినప్పుడూ ఎన్నికలు నిర్వహించాలని కమిటీ ప్రతిపాదించింది. ఎన్నేళ్లు మిగిలి ఉంటే అన్నేళ్ల పాటు కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్నికలు ప్వకుండా నిర్వహించాలని తేల్చి చెప్పింది. ఓటర్ల హక్కులను కాపాడేందుకు వీలుగా లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక ఎన్నికలకు ఒకటే ఫొటో ఐడెంటిటీ కార్డ్ ఉండాల్సిన ప్రాధాన్యతని వివరించింది. కొద్ది రోజులుగా ఈ కోవింద్ కమిటీ రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరుపుతోంది. రాజ్యాంగ నిపుణులతో పాటు మాజీ ఎన్నికల సంఘ కమిషనర్లు, ఎన్నికల సంఘంతో చర్చలు నిర్వహించింది. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై అభిప్రాయాలు సేకరించింది.


# కాంగ్రెస్‌లోకి జితేందర్ రెడ్డి?

మొదటిపేజీ తరువాయి..
పోటీ చేయించేందుకు హైకమాండ్ ప్రయత్నించింది. కానీ ఇద్దరూ పోటీ చేయలేదు. మహబూబ్ నగర్ అసెంబ్లీ స్థానం నుంచి జితేందర్ రెడ్డి కుమారుడికి చాన్సిచ్చారు. కానీ ఆయన ఘోరంగా ఓడిపోయారు. ఈ క్రమంలో ఎపీ టిక్కెట్ కోసం కూడా జితేందర్ రెడ్డి ప్రయత్నించారు. కానీ డీకే అరుణ గత ఎన్నికల్లో స్వల్ప తేడాతోనే పరాజయం పాలు కావడంతో ఆమెకే చాన్సి వ్వాలని నిర్ణయించుకున్నారు. వరుసగా రెండో సారి ఎన్ని కల్లో పోటీ చేయకుండా ఉంటే రాజకీయ భవిష్యత్ గం దరగోళంలో పడుతుందన్న ఉద్దేశంతో జితేందర్ రెడ్డి పోటీకి సిద్ధమయ్యారు. అయితే మహబూబ్ నగర్ స్థానం నుంచి ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి ఉ న్నారు. ఆయన సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడిగా కూడా ఉన్నారు ఆయనను కాదని జితేందర్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే మల్కాజిగిరి స్థానం ఆయనకు ఆఫర్ చేసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. చర్చలు కొలిక్కి రావడంతోనే రేవంత్ రెడ్డి.. జితేందర్ రెడ్డి ఇం టికి వెళ్లి ఆహ్వానించారని భావిస్తున్నారు. మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీకి బలమైన అభ్యర్థి లేరు. పలు పేర్లు పరిశీలనలో వచ్చినప్పటికీ అంత బలమైన నేతలుగా ప్రచారంలోకి రాలేదు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే , నాగర్ కర్నూలు నేత మర్రి జనార్ధన్ రెడ్డి మల్కాజిగిరి నుంచి పోటీ చేయడానికి ఆసక్తి చూపారు. అయితే.. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పెద్దగా ఆసక్తి చూపించలేదు. ప్రత్యా మ్నాయంగా జితేందర్‌ని ఒప్పించినట్లుగా తెలుస్తోంది.

# 2023-24లో దక్షిణ మధ్య రైల్వే స్క్రాప్ అమ్మకాలు

**రికార్డు స్థాయిలో**
**రూ. 411 కోట్ల ఆదాయం నమోదు**

సికింద్రాబాద్ - ప్రభాతసూర్యుడు :
దక్షిణ మధ్య రైల్వే 'మిషన్ జీరో స్క్రాప్' లక్ష్య సాధనలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2023-24లో స్క్రాప్ విక్రయం ద్వారా రూ 411.39 కోట్ల గణనీయమైన ఆదాయాన్ని నమోదు చేసింది. జోన్ తుక్కు అమ్మకంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే బోర్డు నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించింది మరియు గత ఆర్థిక సంవత్సరం అనగా 2022-23 లో స్క్రాప్ అమ్మకం ద్వారా సాధించిన ఆదాయం రూ. 391 కోట్ల కంటే అధికం. భారతీయ రైల్వేల ఇ-ప్రొక్యూర్మెంట్ (ఐఆర్ఇపిఎస్) పోర్టల్ ఆన్లైన్లో నిర్వహించిన ఇ-వేలం ద్వారా స్క్రాప్ అమ్మకాలను సమీకరించడం మరియు వాటి విక్రయాలను చేపట్టడంలో దక్షిణ మధ్య రైల్వే ముందంజలో ఉంది. భారతదేశ వ్యాప్తంగా ఇ-వేలం ప్రక్రియ కొనుగోలుదార్ల మధ్య పారదర్శకత మరియు వేలంలో పోటీతత్వాన్ని మె-రుగుపరిచింది మరియు డిజిటల్ ఇండియా విధానంలో భాగంగా కాగిత రహిత లావాదేవీలకు ఊతమిచ్చింది. ఈ పద్ధతి గతంలోనున్న మధ్యవర్తుల ప్రమేయాన్ని నివారించి ఈ వేలం ద్వారా పారదర్శకతను పెంపొందించడంతో కొనుగోలుదారుల నుండి వచ్చే ఫిర్యాదులను గణనీయంగా తగ్గించాయి. దక్షిణ మధ్య రైల్వే మెటీరియల్స్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ " మిషన్ జీరో స్క్రాప్" ప్రాజెక్ట్ లక్ష్యాని అమలు చేస్తూ తుక్కును వెంటనే గుర్తించడంతో పాటు, ఒక నెల కంటే ఎక్కువ సమయం గాని లేదా ఒక ట్రక్ లోడ్ పరిమాణంలో స్క్రాప్ పేరుకుపోకుండా చర్యలు తీసుకొంటోంది. దీనివలన వర్క్షాప్లు, వివిధ రైల్వే యూనిట్లు



మరియు ప్రాంగణాలను శుభ్రనీగా ఉంచడానికి మరియు స్క్రాప్ సామగ్రి అమ్మకం ద్వారా ఖజానాకు ఆర్థిక వనరుగా దోహదపడుతుంది. ఈ ప్రక్రియ భారత ప్రభుత్వం చేపపట్టిన "స్వచ్ భారత్ అభియాన్" ప్రాజెక్ట్ కు కూడా ఎంతగానో దోహదపడింది.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# మరో 3 నెలలు ఆధార్ అప్‌డేట్ ఫ్రీ...




ముంబై - ప్రభాతసూర్యుడు : ఆధార్ కార్డును ఉచితంగా అప్‌డేట్ చేసుకునే గడువును కేంద్ర ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగించింది. ప్రస్తుతం, చివరి తేదీగా ఉన్న మార్చి 14ను జూన్ 14 వరకు పెంచింది. దీంతో, ఆధార్ కార్డ్‌హోల్డర్లకు మరో 3 నెలల సమయం అందుబాటులోకి వచ్చింది. ఈ గడువులోగా ఆధార్ కార్డ్‌ను పూర్తి ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆధార్ కార్డ్ ఉచిత అప్‌డేషన్ లాస్ట్ డేట్‌ను పెంచిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ఉడాయ్ వెల్లడించింది. ఈ ఉచిత సేవ కేవలం మైఆధార్ పోర్టల్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుంది. తుది గడువు పెంపు వల్ల కోట్లాది మంది ఆధార్ కార్డ్‌హోల్డర్లు లబ్ధి పొందుతారు. ఆధార్ అనేది 12 అంకెల యూనిక్ ఐడీ నంబర్. దీనిలో కార్డ్ హోల్డర్ పేరు, జెండర్, పుట్టిన తేదీ, చిరునామా నుంచి వేలిముద్రలు (బయోమెట్రిక్), కనుపాపలు (ఐరిస్) వంటి సమాచారం మొత్తం ఉంటుంది. ఏ ఒక్క పౌరుడి వేలిముద్రల సమాచారం మరొకరితో సరిపోలదు కాబట్టి, ఆధార్ చాలా ముఖ్యమైన గుర్తింపు కార్డు. దీనివల్ల ఏ వ్యక్తీ తప్పుడు గుర్తింపును సృష్టించలేడు.

## సంపాదకీయమ్..

# బెంగళూరులో నీటి సంక్షోభం

బోర్లు అడుగంటాయి. చెరువులు ఎండిపోయాయి. నదులు పిల్ల కాలువలను తలపిస్తున్నాయి. ఇప్పట్లో వర్షాలు కురిసే అవకాశం లేదు. ఉన్న భూగర్భ జలాలు రోజురోజుకు పడిపోతున్నాయి. ఇలాంటి సమయంలో అక్కడి ప్రభుత్వానికి ఏం చేయాలో అర్థం కావడం లేదు. తెరపైకి అనేక నిబంధనలు తీసుకొచ్చింది. వాటర్ సర్వీసింగ్ సెంటర్లను మూసివేసింది. నీళ్లను అడ్డగోలుగా వాడితే జరిమానా విధిస్తామని హెచ్చరించింది. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. తాగే నీటికి కటకట.. స్నానం వారానికి ఒక్కసారే.. ఇది ప్రస్తుతం దేశ ఐటీ రాజధాని బెంగళూరులో నెలకొన్న పరిస్థితి.మార్చి నెలలోనే బెంగళూరు వాసులు నీళ్ల కోసం ఆర్తనాదాలు పెడుతున్నారంటే.. ఇక ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. బోర్లు ఎండిపోవడంతో బెంగళూరులో నీటి సంక్షోభం తీవ్ర రూపు దాల్చింది. స్థానికులు అవసరాల కోసం ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. ఇదే సమయంలో ట్యాంకర్ నిర్వాహకులు అడ్డగోలుగా చార్జీలు వసూలు చేస్తున్నారు. గతంలో ఒక ట్యాంకర్ 600 నుంచి 1000 వరకు లభ్యమయ్యేది. కానీ ఇప్పుడు ఆ ధర ఏకంగా రెండు వేలకు పెరిగిందంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ధరలు తగ్గించాలని హెచ్చరించడంతో ట్యాంకర్ నిర్వాహకులు నగరానికి రావడమే మానేశారు. దీంతో ప్రజలు అవసరాల కోసం ఆర్.ఓ ప్లాంట్ల మీద ఆధారపడుతున్నారు. అక్కడ కూడా ఒక్కొక్కరికి ఒక్కో క్యాన్ మాత్రమే ఇస్తున్నారు. ప్లాంట్ల వద్ద భారీగా క్యూ ఉండటంతో, నీటి కోసమే గంటలపాటు నిలబడాల్సి వస్తోందని బెంగళూరు నగరవాసులు అంటున్నారు. స్నానం చేయడానికి, వంట చేసుకోవడానికి తగినంత నీరు కూడా లభించడం లేదని వారు వాపోతున్నారు. వంట చేసుకోవడానికి కార్పొరేషన్ నీటిని కాచి, వడపోసి వినియోగిస్తున్నామని చెబుతున్నారు.. గత మూడు నెలలుగా తాము ఈ ఇబ్బంది పడుతున్నామని.. బెంగళూరు నీటి సరఫరా, సీవరేజ్ బోర్డు (బీఎం డబ్ల్యూ ఎస్ఎస్ బీ) అధికారులకు ఫోన్ చేసిన పట్టించుకోవడంలేదని అంటున్నారు.. నీటి కరువు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో నన్ను వైట్ ఫీల్డ్ లోని ఓ హౌసింగ్ సొసైటీ కఠిన నిర్ణయం తీసుకుంది.. నీటి వినియోగాన్ని 20% తగ్గించకుంటే 5000 వరకు జరిమానా విధిసా-మని హెచ్చరించింది.తాగునీటి కరువు నేపథ్యంలో.. ప్రైవేటు వాటర్ ట్యాంకర్లను స్వా-ధీనం చేసుకుంటామని ఉప ముఖ్యమంత్రి శివకుమార్ హెచ్చరించారు.. సమస్య పరిష్కారానికి అన్ని వాటర్ ట్యాంకులు తమ వివరాలను బెంగళూరు నగరపాలక కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కోరారు. లలో ఐదు రోజులు మాత్రమే స్నానం.. వంట చేయడానికి కూడా నీరులేక ఆన్‌లైన్ ఆర్డర్ చేసుకుని కడుపు నింపుకుంటున్నారు. ఇక త్రాగేతర పనుల కోసం శుద్ధి చేసిన నీటిని ఎంతో పొదుపుగా వాడుకుంటున్నారు. కాంగ్రెస్ పాలిత కర్ణాటక రాజధాని బెంగళూరు నగర ప్రజల నీటి కష్టాలు ఇవి. అక్కడి నీటి సంక్షోభం తారా స్థాయికి చేరింది. గుక్కెడు తాగు నీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల బోర్లు ఎండిపోవడంతో నగరంలో ఈ పరిస్థితి నెలకొంది. స్కూళ్లలో విద్యార్థులకు తాగడానికి కూడా నీరు దొరకని దుస్థితి ఏర్పడిందంటే.. అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నీటి కొరత వల్ల పా-ఠశాలలను మూసివేసే పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని పాఠశాలలు ఇప్పటికే ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తున్నాయి. మరోవైపు నగర జలమండలి కూడా సరిపడా నీటిని సరఫరా చేయకపోవడంతో.. ప్రజలు ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. డిమాండ్ పెరగడంలో ట్యాంకర్ల ధరలు అమాంతం పెంచేశారు.కొన్ని ప్రాంతాల్లో గత రెండు నెలలుగా ప్రజలు నీళ్ల కోసం నీటి ట్యాంకర్లపైనే ఆధారపడుతున్నారు. మరోవైపు ఎండాకాలం ప్రారంభం కాకముందే పరిస్థితి ఇలా ఉంటే.. మునుముందు రోజుల్లో పరిస్థితి ఇంకెలా ఉంటుందో అని నగరవాసులు ఆందోళన చెందుతున్నారు. తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో నగరంలో రోజుకు 2,600 నుంచి 2,800 ఎంఎల్‌డీ (మిలియన్ లీటర్స్ పర్ డే) నీటి అవసరం ఉంటే కేవలం 1,300 ఎంఎల్‌డీ నీరు మా-త్రమే ప్రభుత్వం సరఫరా చేస్తోంది. అంటే, అవసరమైన నీటిలో సగం కూడా సరఫరా జరగడం లేదు. దీంతో నీళ్ల ట్యాంకర్లు వచ్చినా సరిపోవడం లేదంటూ వాపోతున్నారు. నీటి కష్టాలు ఎప్పటికి తీరతాయో.. తమకు సాధారణ రోజులు ఎప్పటికి వస్తాయోనని తలలుపట్టుకుంటున్నారు.మళ్లీ వర్షాలు పడితే తప్ప పరిస్థితి మామూలు స్థితికి వచ్చేలా కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. ఈ క్రమంలో పాలకుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరుసగా అధికారంలోకి వస్తున్న ప్రభుత్వాలు రోడ్లు, అపార్ట్‌మెంట్లపై మాత్రమే దృష్టి పెడుతున్నారు. భూగర్భ జలాలలపై ఎన్నడైనా కృషి చేశారా? ఇలాంటి చర్యలు ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వమూ చేయలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారువారందరితో సమావేశమయ్యారు? మరోవైపు నీటి కొరతను నివారించేందుకు ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేసింది. కాగా, రాష్ట్రంలోని 236 తాలూకాల్లో 219 తాలూకాలు తీవ్ర నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్నాయని ప్రభుత్వం ఇటీవల నివేదికలో పేర్కొంది.

# ఎన్ని'కలలో...'

## అన్ని పార్టీలూ డబుల్ డిజిట్ ముచ్చట్లు



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ త్వరలోనే వచ్చేస్తోంది. ఏపీలో ఎంపీతోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. తెలంగాణలో మాత్రం 17 పార్లమెంటు స్థానాలకు ఎలక్షన్ జరగనుంది. ఈ 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో త్రికోణ పోటీ గట్టిగానే ఉంది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మూడు పార్టీలు డబుల్ డిజిట్ తప్పనిసరిగా గెలుస్తామంటున్నాయి. ఇప్పటికే ఈ మూడు పార్టీల మధ్య డైలాగ్ వార్ దుమ్ము రేపుతోంది. సత్తా పే సవాళ్లు పేలుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలు టార్గెట్‌గా తెలంగాణ గట్టుపైన డబుల్ డిజి ట్‌పై దృష్టి సారించాయి బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్.. 2019 లో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 3, బీజేపీ 4, ఓఎం 1 స్థానాలను చేజిక్కించుకున్నాయి. ఇప్పుడు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మూడు డబుల్ డిజిట్‌పై గురి పెట్టాయి. ఇస్ బార్.. చార్‌సౌ పార్.. మిషన్ 400 ప్లస్ లక్ష్యంగా కమలదళం వ్యూహాలకు పదను పెడుతోంది. దక్షిణాదిపై ముఖ్యంగా తెలంగాణ మీద బీజేపీ హైకమాండ్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. గత లోకస్‌భ ఎన్నికల్లో బీజేపీ 4 ఎంపీ స్థానాలను గెలుచుకుంది. ఈసారి తెలంగాణలోని 17 ఎంపీ స్థానాల్లో 12 సీట్లు బీజేపీ గెలుచుకోవడం ఖాయమన్నారు అమిత్‌షా. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ మూడు ఎంపీ స్థానాలు చేజిక్కించు కుంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 14 ఎంపీ స్థానాలు గెలవాలనేది కాంగ్రెస్ టార్గెట్. అంటే అదనంగా 11 స్థానాలపై గురి పెట్టింది. అధికారంలో ఉన్న పార్టీ.. అందులోనూ రేవంత్ లాంటి నాయకుడు సీఎం సీట్లో ఉన్నసమయంలో అధి ష్టానానికి ఆశలు గట్టిగానే ఉంటాయి. ఇక లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సిద్ధమైంది బీఆర్ఎస్. గత ఎన్నికల్లో 9 ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్న బీఆర్ఎస్..ఇప్పుడు డబుల్ డిజిట్ పక్కా అంటోంది. అయితే 2024 ఎన్నికలు టార్గెట్‌గా కాంగ్రెస్– బీఆర్ఎస్ మధ్య ఇప్పటికే సవాళ్లు ఓ రేంజ్‌లో రీసౌండ్ ఇచ్చాయి. రా చూస్కుందాం అంటూ సీఎం రేవంత్ వ్యాఖ్యలకు ఘాటుగానే రియాక్ట్ అయ్యారు కేటీఆర్.డబుల్ గేమ్స్ అంటే ఇప్పటివరకు ఒక లెక్క ఇప్పటి నుంచి మరో లెక్క. తెలంగాణలో రెండంకెల స్కోరు కొడితే ఆ పార్టీ ఆధిపత్యం వచ్చే ఐదేళ్లు కొనసాగుతుందనేది పక్కా..

> 2024 లోక్‌సభ ఎన్ని కలు టార్గెట్‌గా తెలంగాణ గట్టుపైన డబుల్ డిజిట్‌పై దృష్టి సారించాయి బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్.. 2019 లో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 3, బీజేపీ 4, ఓఎం 1 స్థానాలను చేజిక్కించుకున్నాయి. ఇప్పుడు బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మూడు డబుల్ డిజిట్‌పై గురి పెట్టాయి. దక్షిణాదిపై ముఖ్యంగా తెలంగాణ మీద బీజేపీ హైకమాండ్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. గత లోకస్‌భ ఎన్నికల్లో బీజేపీ 4 ఎంపీ స్థానాలను గెలుచు కుంది. కాంగ్రెస్ మూడు ఎంపీ స్థానాలు చేజిక్కించుకుంది. 9 ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్న బీఆర్ఎస్..ఇప్పుడు డబుల్ డిజిట్ పక్కా అంటోంది. డబుల్ గేమ్స్ అంటే ఇప్పటివరకు ఒక లెక్క ఇప్పటి నుంచి మరో లెక్క. తెలంగాణలో రెండంకెల స్కోరు కొడితే ఆ పార్టీ ఆధిపత్యం వచ్చే ఐదేళ్లు కొనసాగుతుందనేది పక్కా..

# 12 కోట్ల స్థిరాస్తులు, 1.5 కిలోల బంగారం, 26 లక్షల నగదు

## జమ్మికుంట తహసీల్దార్ రజనీ అక్రమ ఆస్థుల డొంక



హనుమకొండ - ప్రభాతసూర్యుడు : కరీంనగర్ జిల్లా జమ్మికుంట తహశీల్దార్ రజినీ అక్రమ ఆస్తుల డొంక ను ఏసీబీ అధికారులు తవ్వారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉందనే ఫిర్యాదుతో సోదాలు జరిపారు. ఏక కాలంలో ఆరు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. హనుమకొండలోని బంధువులు, బినామీల ఇళ్లలోనూ సోదాలు జరిపారు. బహిరంగ మార్కెట్ లో 12 కోట్ల విలువ గల స్థిరాస్తులు గుర్తించారు. 22 ఓపెన్ ప్లాట్స్ రిజిస్ట్రేషన్ పాత్రలు, 7 ఎకరాల వ్యవసాయ భూమి పత్రాలు , 26 లక్షల నగదు,1 కిలో 462 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.


# ఆటో ఓనర్లకా.. డ్రైవర్లుకా..



> ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ జర్నీ వల్ల తాము వీధిన పడ్డామని, కుటుంబ పోషణ భారమైందని ఆటోడ్రైవర్స్ ఆందోళన బాట పట్టారు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.12 వేల జీవన భృతి కల్పిస్తామని అసెంబ్లీ వేదికగా మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు.

వరంగల్ - ప్రభాతసూర్యుడు : సిక్స్ గ్యారెంటీస్ పథకాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసింది. మహిళలు, ట్రాన్స్‌జెండర్స్ తెలంగాణ వ్యాప్తంగా టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయడం ఈ పథకం ఉద్దేశం. అయితే ఈ పథకం ప్రారంభం నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటుంది. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఇంకా లోటు బడ్జెట్‌లోకి నెడుతుందని రాజకీయ నాయకులు ఆరోపిస్తుండగా ఫ్రీ టికెట్ మూలంగా డబ్బులు చెల్లించే మాకు సీట్లు దొరకడం లేదని పురుషులు ఆందోళన వ్యక్తం చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మరోవైపు మహిళలు ఉచిత ప్రయాణం కారణంగా ఆటోలు ఎవరూ ఎక్కడం లేదని ఆటో డ్రైవర్లు రోడ్డెక్కిన విషయం తెలిసిందే.ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ జర్నీ వల్ల తాము వీధిన పడ్డామని, కుటుంబ పోషణ భారమైందని ఆటోడ్రైవర్స్ సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఆందోళనల బాట పట్టారు. వీరికి బీఆర్ఎస్, బీజేపీలు మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.12 వేల జీవన భృతి కల్పిస్తామని అసెంబ్లీ వేదికగా మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం మీడియా ముఖంగా ఇదే విషయాన్ని చెప్పారు. అయితే ఏడాదికి రూ.12 వేలు మనిషి జీవనానికి ఎలా సరిపోతాయని ఆటో డ్రైవర్లు ప్రశ్నిస్తున్నారు. రోజుకు రూ.33 పడుతుందని ఆ డబ్బులతో కనీసం టీ కూడా వచ్చే పరిస్థితి తెలంగాణలో లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇస్తే నెలకు రూ.12 వేల జీవన భృతి ఇవ్వాలని లేకపోతే మహాలక్ష్మి పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవన భృతి చెల్లిస్తామని ప్రకటించి నెల రోజులు అవుతున్నా.. నేటికి ఆ పథకాన్ని కూడా అమలు చేయలేదని, అసలు డబ్బులు ఇచ్చే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మండిపడుతున్నారు. ఇచ్చే రూ.12 వేలు కూడా ఆటో యజమానికి ఇస్తారా..? లేక డ్రైవర్‌కు ఇస్తారా అన్నది క్లారిటీ ఇవ్వలేదని వాపోయారు. ఆ పథకానికి ఇంకా విధివిధానాలు కూడా తయారీ చేయలేదని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఉచితంగా డబ్బులు ఇస్తూ రాష్ట్ర ఖజానాపై భారం మోపేకంటే ఉచిత బస్ సౌకర్యాన్ని తొలగించి లక్షాలది మంది ఆటో కార్మికులను కాపాడాలని ఆటోవాలాలు కోరుతున్నారు.

# ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : ఉత్తర ఛత్తీస్‌గఢ్ విదర్భ, తెలంగాణ మీదుగా ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక వరకు ఉన్న నిన్నటి ద్రోణి, ఈ రోజు అంతర్గత ఒడిషా నుంచి దక్షిణ ఛత్తీస్ ఘడ్, తెలంగాణ, కర్నాటక మీదుగా తూర్పు మధ్య అరేబియా సముద్రం వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి. మీ. ఎత్తులో కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ రోజు కింది స్థాయిలోని గాలులు దక్షిణ, నైరుతి దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో ఈ రోజు, రేపు, ఎల్లుండి తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. ఎలాంటి హెచ్చరికలు జారీ చేయలేదు.హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 36 డిగ్రీలు, 24 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో దక్షిణ, నైరుతి దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 36.5 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 25.8 డిగ్రీలుగా నమోదైంది. 47 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది.ఉత్తర ఛత్తీస్ గఢ్ నుంచి ఉత్తర అంతర్గత కర్ణాటక వరకు గల ద్రోణి ఇప్పుడు దక్షిణ ఛత్తీస్ గఢ్, తెలంగాణ, కర్ణాటక మీదుగా అంతర్గత ఒడిశా నుంచి తూర్పు మధ్య అరేబియా సముద్రం వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో కొనసాగుతోందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఏపీ, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో దక్షిణ, నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయని తెలిపారు.ఈ ప్రభావంతో ఏపీలో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు పొగమంచు ఉంటుందని చెప్పారు. ఉత్తర కోస్తాంధ్రలో తేలికపాటి వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. రాయలసీమలో వాతావరణం పొడిగానే ఉంటుందని వాతావరణ అధికారులు వెల్లడించారు.

# ఎంబిఎ విద్యార్థిని మృతి

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : ములుగు జిల్లా కు చెందిన ఎంబిఎ విద్యార్థిని దిల్ సుఖ్ నగర్ లోని ప్రయి-ఎవేటు ఉమెన్స్ హాస్టల్ లో ఉంటూ బలవన్మరణానికి పాల్పడివంది. యువతి మృతి పై కుటుంబసభ్యులు చైతన్య పురి పోలీసులకు ఫిర్యాదు చేపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని , పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి కి తరలించారు. పోస్టు మార్టం నివేదిక తదనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని చైతన్య పురి పోలీసులు తెలిపారు.

# ఖమ్మంలో విషాదం..

## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

ఖమ్మం - ప్రభాతసూర్యుడు : ఖమ్మంలో విషాదం జరిగింది. హరి (19) మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. కొంతకాలంగా రేవతి సెంటర్ కు చెందిన ఓ యువతితో ఒక యువకుడు ప్రేమలో వున్నాడు. యువకుడికి మద్దతు ఇస్తున్నాడని హరిని యువతీ తరపు బంధువులు తీవ్రంగా కొట్టినట్లు సమాచారం. మనస్థాపంతో హరి సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య చేసుకున్నాడు. హరిని కొట్టి చంపారని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలిపారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215